
# నర్మదా పరిక్రమ



శ్రీ సద్గురు JV S మాష్టర్ గారు

పద్మజ ప్రసాద్ బేతనభోట్ల

## ముందు మాట

నర్మదా పరిక్రమ చేయు మార్గము అంతా అడవులు, కొండలతో నిండి వుండి కొంచెం కష్టంతో కూడి వుంటుంది. నర్మదా నదిని ఆనుకుని చేసే ఈ పరిక్రమ గురువు యొక్క ఆజ్ఞతో, గురు కృపకు పాత్రులై చేస్తే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతిగా మిగులుతుంది. బీడ్కర్ మహరాజ్ గారి పరిక్రమ, దారిలో వారు ఎదుర్కొన్న అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభవాలు గురించి తెలుసుకుందాం.

# శ్రీ రంగ అవధూత నర్మదా పరిక్రమ

### రచన:శ్రీ సద్గురు JV S మాష్టర్ గారు



చావిడి (షిర్డీ) లో శ్రీ శివనేశన్ స్వామి పాడే భజన "శ్రీరంగ అవధూత గురు తవ శరణం" అనే చరణముంటుంది.

శ్రీ రంగావధూత గారి తల్లిదండ్రులు విఠల్, రుక్మిణి, వీరు గుజరాత్ లోని "గోద్రా"లోని విఠల్ మందిరం లో పూజాదికాలు శ్రద్ధగా నిర్వహించేవారు. "నేను మీ ఇంటికి వస్తాను'' అంటూ విఠల్ భగవానుడు ఆ దంపతులకు స్వప్న దర్శనమిచ్చి చెప్పారు. ఈ స్వప్నాన్ని నిజం చేస్తూ 21-11-1889 నాడు శ్రీ రంగ అవధూత ఆ పుణ్య దంపతులకు జన్మించారు. మొదట పాండురంగడని నామకరణం చేశారు. ఇది కాలాంతరంలో | రంగావధూతగా మారింది. బాల్యంలో బొమ్మలతో గాక, దేవతల విగ్రహాలతో ఆడుకునేవాడు. ఔదుంబర్, గణగాపూరు, నర్సోబావాడి వంటి దత్తక్షేత్రంలను తల్లి దండ్రులతో, బాల్యంలోనే దర్శించాడు. నరసోబావాడిలో వున్న శ్రీ వాసుదేవానంద సరస్వతి "నీవెవరివాడివి!" అని అడగ్గా, "మీవాడినే" అంటూ ఆ యతీశ్వరుడిని కౌగిలించుకున్నారు. శ్రీ గురుచరిత్ర పారాయణ చేసి, దత్తానుగ్రహ పాత్రుడై, సంస్కృతంలో కవిత్వమల్లగల సామార్థ్యం పొందాడు.

తపస్సు కై హిమాలయాలకు వెళ్ళదలచి, ఖాండ్వా లోని అవధూత శ్రీధునివాలాదాగారి ఆశీస్సులందుకున్నాడు. వారు "హిమాలయా జానే వాలా ఆయా హై, నర్మదాకి నారే జానే కా హై'' అంటూ భవిష్యత్తులో శ్రీ రంగావధూత నర్మద ప్రక్కనే స్థిరపడతారని సూచించారు. అక్కడి నుండి సాయి ఖేడా, మీదుగా నిమాడ్ జిల్లాలోని 'మోరటిక్కా గ్రామం వచ్చి, ఓంకారేశ్వర్ ఆలయంలో బస చేశారు .అక్కడున్న శ్రీ చంద్రశేఖరానంద సరస్వతిని, దీక్షనిమ్మని ప్రార్థించగా నేను రానున్న కార్తీక మాసంలో సమాధి చెందుతాను. నీవు నీ స్వస్థానానికి వేళ్ళు అని అన్నారు. బరోడా వచ్చి శ్రీ లాగడే స్వామి ని దర్శించుకున్నారు. నర్మదా తీరంలో నిర్జన ప్రదేశం చూసాకో అన్నారు కానీ దీక్ష ఇవ్వలేదు. ఇంకా స్థల నిర్ణయం జరుగలేదేమాయని దిగులుపడ్డారు. తన గురువు శ్రీ వాసుదేవ నందులు, గుజరాత్ లోని స్థిరపడమన్న విషయం గుర్తొచ్చింది. ఉండేందుకు కాని, హిమాలయాలకు వెళ్ళేందుకు కానీ, తనకు చోటు, అనుమతి లభించిండం లేదని గ్రహించాడు. చివరకు సాకొరివెళ్ళి శ్రీ ఉపాసిని మహారాజ్ ను దర్శించి , ఆశీస్సులు కోరాడు. "ఆ పూటకు ఆహారాన్ని తప్ప మరి దేనిని ఇతరుల నుండి ఉచితంగా తీసుకోవద్దు. జన సంసర్గానికి దూరంగా వుండు. జీవిత లక్ష్యం పై మనసు నిల్పి, భగవంతుని ధ్యానంలో నిమగ్నమై మవునాన్ని పాటించు'' అని సలహానిచ్చారు. అక్కడి నుండి బయలుదేరి, గుజరాత్ లో నర్మద ఒడ్డున ఉన్న , నాగేశ్వర్ లోని "కపర్దేశ్వర్'' శివాలయాన్ని తపో క్షేత్రంగా ఎన్నుకొని, చిన్న పర్ణశాలను నిర్మించుకున్నారు. ఆనాటికా ప్రదేశం తేళ్లు, సర్పాలు, చీమలకు నిలయంగా వుంది. ఇక్కడి "కాపాథేశ్వర్''ను, సాక్షాత్తు 'గణపతి' యే ప్రతిష్టించారని స్థల పురాణం చెప్తుంది. "నారోపంత్'' అనే వానికి, ఈశ్వరుడు , స్వప్న దర్శనమిచ్చి తాను "ఇసుకలో మునిగి వున్నాను. వెలికితీసి మందిరం , నిర్మించు'' అని పదే పదే చెప్పగా, అతడట్లే చేశాడు. అందుకే ఆ ప్రదేశానికి నాగేశ్వర్' అనే పేరు స్థిరపడింది. శ్రీ రంగవధూత ఏ వేపచెట్టు క్రింద తపస్సు చేశారో ఆ చెట్టుకొమ్మలు సహజంగా పైపైకి పోక, నేలకు వంగి, వారికి ఆచ్చాదన కల్పించడమేగాక, ఆ కొమ్మ ఆకులు, తమ సహజ చేదును విడిచి, తియ్యగా మారడం అందరిని ఈనాటికి ఆశ్యర్యపరుస్తున్నది.దత్తాత్రేయని పరిపూర్ణ కృపకు పాత్రులను చేసే నర్మదా పరిక్రమ చేయాలని అనుకున్నారు. .

ఇది గురు అనుగ్రహముతో సులభం.సుమారు 2,000 km దూరం ముళ్లలో నిండిన అడవి ప్రాంతం కుండా చెప్పలు వేసుకోకుండా నడవాలి. భగవంతుని, గురు కృపకు పాత్రులైన వారు ఈ పరిక్రమ ను పూర్తి చేస్తారు.ఇలా పరిక్రమ ను చేసే వారిని పరిక్రమ వాసి అంటారు.ఒకటి లేక రెండు గుడ్డలు,బిక్షా పాత్ర, చేతి కర్ర మాత్రమే వెంట ఉంచుకోవాలి. దారికడ్డంగా పడి వున్న ముండ్లను తొలగించేందుకు, ముకు అడవి జంతువుల నుండి రక్షణ కొరకు, ఈ కర్ర పనికి వస్తుంది. నదికి దూరంగా పోరాదు. నది గట్టు మీదనే విశ్రాంతి తీసుకోవాలి. మధ్యప్రదేశ్ లోని అడవిగుండా నడచేటప్పడు, దొంగలు, పరిక్రమ వాసి లను సమస్తాన్ని దోచుకుంటారు. పరిక్రమ ఎప్పడూ ఒంటరిగానే పూర్తి చేయాలి. ఈనాడు పరిక్రమ వాసీలకు ప్రభుత్వం వారు, రక్షణ కల్పిస్తున్నారు. నర్మద పరిక్రమ చేయాలన్న నిర్ణయం తీసుకోగానే "గండా మహరాజు'' కలుసుకోమన్న వాసుదేవనంద సరస్వతి స్వామి ఆదేశం వారికి వినిపించింది. శ్రీ దత్తస్వామి ప్రతిరూపులైన శ్రీ వాసుదేవానంద సరస్వతిగారి శిష్యుడే ఈ గాండా' మహారాజ్. 1936 లో దేహత్యాగం చేసిన వీరి సమాధి, ఈనాడు చీమలకు ఆ గూంజ్'' లో ఉంది. గుండా మహారాజ్ ను కలిసి, ఆశీస్సులందుకొని రంగవధూత నర్మద పరిక్రమకు ఉపక్రమించారు. సాధారణంగా 6 నెలలు పెట్టె ఈ నర్మద పరిక్రమ, శ్రీ రంగా అవధూత, 108 రోజుల్లోనే పూర్తిచేసి | అందరినీ ఆశ్చర్యపరచారు. ఒక్కొక్కరోజు పట్టుదలతో 80 కిలోమీటర్లు నడిచే వారు. ఈ శ్రమతో వారికి జ్వరం వచ్చింది. ఈ జ్వరం, పరిక్రమ పూర్తి|అయ్యేదాకా వారిని వదలలేదు. కాపీనం ధరించి, అంగవస్త్రం కప్పకునేవారు.

నెత్తి పై టోపీ, భుజంపై నల్లని గొంగళి, చేతి కర్ర, చిన్న సంచి లతో పరిక్రమ కామ పూర్తి చేశారు.ఆ చిన్న సంచిలో, నాలిక బద్ద, పండ్ల పొడి, ముళ్ళు తీసుకొనే సూది, బెల్లం గడ్డం ఉండేది. ఆకలి అయినప్పడు బెల్లపు నీరు తాగేవారు. ఒత్తుగా

జుట్టు పెరిగి పిచ్చివాడిలాగా కనిపించేవారు. సాటి ప్రయాణీకులకు ధైర్యం చెప్పి, నడవలేని వారికి, వృద్ధులకు సేవలందించారు. ఆకలి తీవ్రమైనప్పుడుఅమృతం లాంటి నర్మదా నీటి ని బెల్లం కలుపుకొని త్రాగేవారు. ఈ నీటితో సకల రోగాలు నయం అయ్యేవి. .

నడవలేని నారికి, వృద్ధులకు సీవలం దించే వారు .ఆకలి తీవ్రమైన ప్పడు అమృతం వంటి నర్మద నీరులో బెల్లం కలుపుకొని తాగేవారు.ఆ నీటిలో సకలరోగాలు నయమయ్యేవి, ప్రయాణ బడలికలో ఒకరోజు నీరసించి నర్మదా లో స్నానం కుండా చేయలేని స్థితి కి జారుకున్నారు. కానీ నియామోల్లంఘునకు వారి మనసు ససేమిరా ఒవుకోలేదు. వెంటనే నదిలో దూకి 3 మునకలు వేశారు. దేహబాధలన్నీ మటుమాయమయ్యాయి. ఆకలిదహించుకుపోతోంది. ప్రక్కనే గట్టు పైన రొట్టె, వెన్న పెట్టి వున్నాయి. అక్కడ రొట్టెలనెవరు వుంచారాయని అటు ఇటు చూచారు, కానీ ఎవ్వరూ లేదు. ఓంకారేశ్వరుడు, నర్మదామాతలే తన ఆహారాన్ని ప్రసాదిస్తున్నట్లు తోచి రొట్టెలు తిని ఆకలి తీర్చుకున్నాడు. మానస సరోవరంలో పుట్టిన సరయు నది అయోధ్య గుండా ప్రయాణించి గంగలో కలుస్తుంది. ఇలాగే అనేక నదులు ఎక్కడెక్కడో పుట్టి నర్మదలో కలుస్తాయి. ఇవి నర్మదలో కలిసేచోట పడవలో వాటిని దాటి, అవతలి ఒడ్డుకు చేరి, తిరిగి పరిక్రమణ సాగించారు. ఒకసారిలా పడవలో నదిని దాటేటప్పుడు అది సుడిగుండంలో చిక్కుకుంది. పడవలో ఉన్న వారికి మరణం తప్పదనిపించింది. తమకు కాపాడమని పడవలోని వారు శ్రీరంగావధూతను ప్రార్థించారు. ఆ మహనీయుడు శ్రీ నర్మదామాతను ప్రార్థించగా పడవ సురక్షితంగా ఒడ్డుకు చేరింది. సత్యనిష్ఠ, నిర్భయత్వం. ఈశ్వరభక్తి వారికి పెట్టని ఆభరణాలు. ఒకసారి "శూలపనేశ్వర్" అనే ప్రాంతంలో ముండ్ల చెట్టు పొదలగుండా ముందుకు సాగిపోతున్నారు. సాయంకాలమైంది..!

సత్యనిష్ఠ, నిర్భయము | ఈశ్వరభక్తి వారికి పెట్టని ఆభరణాలు. ఒకసారి "శూలపనేశ్వర్" అనే ప్రాంతంలో ఆ ముండ్ల చెట్ల పొదలగుండా ముందుకు సాగిపోతున్నారు. సాయంకాలమైంది. అటువైపు "గిరినార్" నుండి కాలినడకన వస్తున్న ముగ్గురు సాధువులు కనిపించారు. వారి వద్ద శూలాలు, చిప్లాలు వున్నాయి, వారు "హర హర మహాదేవ"అని "బమ్ గిరినారి" యని కేకలేస్తున్నారు. శరీరమంతా బూడిద పులుము కున్నారు. జుట్టు జడలుకట్టి వుంది. చేతిలో పుర్రెలు వున్నాయి. వాటితోనే వీరు నీళ్ళు త్రాగుతున్నారు. వీరిని "కాపాలీ" అంటారు. గిరినార్లో దత్త పాదుకలు ఉన్నప్పటికి ఈ కాళీమాత భక్తులు కూడా వుంటారు. ఎర్రని పూలు, ఎర్రటి కోడి మాంసం, ఎర్రటి మద్యం, అరుదుగా నరమాంసం, కాళీమాతకు నైవేద్యంగా సమర్పిస్తారు. చీకటి పడింది. అడవి జంతువుల, పక్షుల అరుపులు వినిపిస్తున్నాయి. నది ఒడ్డునే అనువైన ప్రదేశాన్ని చూచుకొని, శ్రీరంగావధూత ధ్యానానికి కూర్చున్నారు. ఇంతలో ఆ సాధువులు, "దూరంగా, నది రేవు దగ్గరకు వెళ్ళమని రంగావధూత ని ఆజ్ఞాపించారు.

రంగవధూత ధ్యానానికి కూర్చున్నారు.ఇంతలో సాధువులు "దూరంగా నది రేవు దగ్గర కూర్చో అని అజ్ఞాపించారు.నీళ్లు తాగేందుకు అడవి జంతువులు అక్కడికి వస్తాయి. ఏ అడవి జంతువులు అయిన వీరిని చంపితే వారిని ఆ రాత్రి పూజ లో నివేదన చేయవచ్చని వారి దుర్మార్గపుఆలోచన కావొచ్చు.కానీ రంగవధూత జంకక వారు చెప్పిన చోటే ధ్యానానికి కూర్చున్నారు. అడవి జంతువుల అలికిడి వినిపించినప్పడు మంటలు వేసి, తనకు ,ఆ సాధువులకు రక్షణ కల్పిస్తూ తెల్లవార్లు శ్రీదత్త ధ్యానంలో గడిపారు. తూర్పున తెల్లవారుతున్న సమయంలో శ్రీరంగావధూత వెనుక నుండి ఒక పెద్దపలి వెనుక నుండి మీదకు దూకి సమీపానికి వచ్చి వారి ముఖంలోకి చూసి తలదించుకొని అడవిలోకి వెళ్ళిపోయింది. ఈ దృశ్యాన్ని చూచిన సాధువులు శ్రీ రంగావధూతను పరమేశ్వరుడు కాపాడుతున్నాడని తెలుసుకొని, తమ దుష్ట సంకల్పానికి స్వస్తి పలికారు. ఇలా ఎన్నో కష్టనష్టాల నుండి రక్షింపబడి, 106 రోజులకు నాగేశ్వర్ కు సమీపంలోని

“బరూచ్” కి చేరుకున్నారు. “బరూచ్” లో శ్రీ శంకర మఠం పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరస్వామిని కలిశారు. తన పీఠానికి వారసుని చేస్తామని శ్రీరంగావధూతతో చెప్పారు. కానీ శ్రీ దత్తస్వామి సేవకే తన సర్వస్వం అర్పించిన ఆ రంగావధూత ఆ వినతిని సున్నితంగా తిరస్కరించారు. 108వ రోజుకు తిరిగి నాగేశ్వర్ చేరి, పరిక్రమ పూర్తి అయినది గాన, ఉద్వాసనచేసి, దీక్ష ను విరమించారు. పరిశ్రమ కు ముందు, చివర, మహనీయుల దర్శనం ఆశీస్సులు పుష్కలంగా లభించటం, కేవలం తన గురుదేవులు శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి కృపగా భావించారు. ఈ పరిక్రమను ఇంతవేగంగా, శుభప్రదంగా పూర్తి చేయడం వెనుక “అవధూత చింతన శ్రీ గురుదేవ దత్త” అనే నిరంతర నామస్మరణ రూపమైన శ్రీ దత్త కృప కూడా కారణమని మనం తెలుసుకోవాలి .

గుజరాత్ లోని అంక్లేశ్వర్ పక్కనే నర్మద ఒడ్డున "బరూచ్" (జిల్లా కేంద్రం) ఉంది. ఈక్కడికి 25 కిలోమీటర్లు దూరంలో నాగేశ్వర్ శ్రీ రంగావధూత సమాధి ఉంది. వాసుదేవానంద సమాధి, నారేశ్వర్ సమీపంలోని గరుడేశ్వర్ లో ఉంది.ఈ పుణ్యక్షేత్రాలు అన్ని నర్మదా మాత ఒడ్డునే ఉండటం విశేషం.నారేశ్వర్ లో నిత్యం అన్నదానం జరుగుతుంది.

**సమాప్తము**

# బీడ్కర్ మహరాజ్ గారి నర్మదా పరిక్రమ



श्रीसद्गुरू रामानंद बीडकर महाराज

బీడ్కర్ మహరాజ్ గారు తన గురువైన స్వామి సమర్ధ(అక్కల్కోట మహరాజ్) ఆజ్ఞ మేరకు ఒక రెండు జతల గుడ్డలు మాత్రం తీసుకుని బయలుదేరారు. వీరు నది యొక్క దక్షిణవైపు ఒడ్డునుంచి పరిక్రమ ప్రారంభించారు. "ఎవరయినా దారిలో గొప్ప యోగి పరిచయమవుతారా? ఏమయన మహిమలు కనపడతాయా? నా విధి ఎలా వుందో?",అని అనుకుంటూ గుజరాత్ లోని బరూచ్ చేరారు. తీవ్రమైన ఎండ, చలి, చెప్పలు లేకుండా నడవడం, ఆహార పానీయాలు దొరకక పోవటం లాంటి కష్టాలు ఎదుర్కొన్నారు. దారిలో ఒక కోపస్వభావము కల ఒక గోసాయిని కొండమీద కలిసారు. వారు రెండు రోజుల నుంచి నిరాహారముగా వున్నప్పటికి ఆ గోసాయి రెండు పెద్ద నీటి కుండలు ఇచ్చి నర్మదా నీరు తెమ్మని పంపారు. వారు నీరు నింపుకుని ఎండలో పాదములు మండుచుండగా, వేడిగా వున్న ఇసుకలో, తీవ్రమైన ఆకలితో స్వామి సమర్ధ నామజపం చేసుకుంటూ వస్తుండగా అలసటతో ఎండ వేడికి కళ్ళు తిరిగి పడిపోయారు. కుండలు పగిలిపోయాయి. అదే సమయంలో కృష్ణ భక్తుడైన ఆ గోసాయి కుటీరంలో కల కృష్ణ విగ్రహం ఆకారము పెరిగి వణక సాగింది. ఆ మహిమ చూసిన వెంటనే గోసాయి తన తప్ప తెలుసుకుని బీడ్కర్ మహరాజ్ ను వెతుక్కుంటూ వచ్చి, వారి కుటీరానికి తీసుకుని వెళ్లారు. సగుణోపాసనలో వున్న ఆ గోసాయికి, నిర్గుణోపాసన, ధ్యానం లో మెలుకువలు తెలిపి, నర్మదా పరిక్రమకు వచ్చే ప్రజలకు సహాయపడమని చెప్పి ముందుకు సాగారు.

తరువాత దారిలో వారు అహంకారముతో కూడి, తనను తాను గొప్ప యోగి అనుకునే ఫట్టర్ గీర్ బువా అను సాధువు కుటీరమునకు వచ్చారు. అక్కడ వున్న ఆ సాధువు దగ్గర ఉన్న నిప్పలేని పెద్ద హుక్కా తీసుకుని, గురుదేవులయిన స్వామి సమర్ధను తలచుకుని దీర్ఘశ్వాస తోనే వెలిగించి హుక్కా పీల్చారు. ఒక రోజంతా తీవ్రమైన ధ్యానం లోనే గడిపారు. ఈ సంఘటనతో ఫట్టర్ గీర్ బువాకు అహంకారం తొలిగి బీడ్కర్ మహరాజ్ కి నమస్కారం చేశాడు. అప్పడు మహరాజ్ వీరికి, "సిద్ధుల వెనుక పడవద్దు. అవి నిజమైన పరమ సత్యాన్ని, పరబ్రహ్మ తత్వానికి దూరం చేస్తాయి. మనస్సును

స్వాధీనంలో వుంచుకుని, ఏకాగ్రచిత్తంతో మన లక్ష్యం మీదనే మనస్సు పెట్టి సాధన చేయాలి, అని సలహా ఇచ్చి పరిక్రమలో ముందుకు సాగారు.

నర్మదా పరిక్రమలో ముందుకు సాగుతూ ఒక రాత్రి కటిక చీకటిలో దట్టమైన అడవిలో ప్రవేశించారు. వారికి రహదారి కనపడక ఒక చిన్న తుప్పు పట్టిన ఇనుప ముక్క సాయంతో స్వామి సమర్థ నామజపం చేసుకుంటూ మంటను వెలిగించి ధ్యానస్తులైనారు. ఇంతలో కొంచెం దూరంలో ఒక పెద్దపులి వీరి వైపుకు తీక్షణంగా చూస్తూ కూర్చొని ఉంది. వారు తెలివిగా దానివైపు చూస్తూ స్వామి సమర్థ నామము బిగ్గరగా ఉచ్ఛరించసాగారు. ఆశ్చర్యంగా ఆ పులి అక్కడ నుంచి వెళ్లి పోయింది. తనను రక్షించిన తన గురువు యొక్క అపారమైన కరుణకు, వారి కళ్ల నుంచి నీరు ధారాపాతంగా కారసాగింది. తెల్లవారగానే వారు ఆ అడవిలో నడక ప్రారంభించారు. దూరంగా నర్మదా నది కనపడగానే ఆనందంతో నదిలోకి దూకి, నర్మదా నీరు కడుపునిండా తాగి దాహం తీర్చుకున్నారు. తరువాత ఆ ఇసుకలో నది వెంబడి నడక సాగించారు. అర కిలోమీటరు నడిచిన తరువాత ఒక దట్టమైన చెట్ల సమూహం కనిపించింది,

బీడ్కర్ మహరాజ్ ఆ గుహలోకి ప్రవేశించారు. అక్కడ ఒక మైదాన ప్రాంతం కనపడింది. ఆ ప్రాంతం అంతా చక్కటి లతలతో అదంగా అలంకరింప బడి ఉన్నది. శుభ్రమైన దారికి ఇరువైపులా సుగంధభరితమైన పూల చెట్లు ఉన్నాయి. ఆ దారి వెంబడి వెళుతుండగా ఒక పెద్ద ద్వారం కనపడింది. అక్కడ ఒక పెద్దపులి, ఇదివరకు అడవిలో కనిపించినది కనులు మూసుకుని కూర్చుని ఉన్నది. మొదట వారు భయపడిరి. తరువాత వారికి ఇదంతా తన గురువు యొక్క మహిమ అని గోచరించగా గురు చరణాలకు శరణాగతి చెందిరి. అప్పుడు ఆశ్చర్యంగా ఆ పులి స్థానంలో తన గురువైన స్వామి సమర్థ కనిపించారు. వారి పాదాలను భక్తితో ఆనందాశ్రువులతో అభిషేకించగా, స్వామి, "పుత్రా!భయపడకు ",అని దీవించారు. అక్కడ నుంచి వారు తన గురు దర్శనం లభించడంతో, ఆనందంగా, నిర్భయంగా ముందుకు సాగారు. దారిలో వారికి ప్రకృతి సౌందర్యంతో నిండివున్న ఒక కుటీరం కనిపించగా అందులోకి ప్రవేశించారు. కుటీరంలో జడలు కట్టివున్న జుట్టుతో, పులి చర్మం ధరించిన ఒక సాధువు, బీడ్కర్ మహరాజ్ గారికి రెట్టింపు ఆకారంలో వున్న ఒక సాధువు తీవ్రమైన ధ్యానం లో వున్నారు. వారికి నమస్కరించి ఎన్నో ఆధ్యాత్మిక సంభాషణలు జరిపి, తన సందేహాలు తీర్చుకున్నారు. ఆ సాధువు ప్రేమతో మహరాజ్ గారికి మానవజన్మ పరమార్థం, భగవంతునిలో కలిసిపోయే విధానం గురించి బోధ చేశారు. అంతే కాకుండా ఆ యోగి ఒక వేరు తీసుకుని నిప్పుల మీద కాల్చి బీడ్కర్ మహరాజ్ గారికి ఇచ్చి తినమన్నారు. దానిని తిన్నవారు ఎనిమిది రోజులు ఆహారం లేకుండా వుండగలరు అని తెలిపారు. దీని వలన నర్మదా పరిక్రమ దిగ్విజయముగా పూర్తి చేయగలిగిరి.

తరువాత వారు ఒక పెద్ద రహదారి మీదకు వచ్చిరి. సాధువుగా కనిపిస్తు ఆధ్యాత్మికత నమ్మని, భస్మాలు తయారుచేయు ఒక సాధువుకు అసలైన ఆధ్యాత్మికత వివరించి,సాధనా మార్గంలోకి మళ్లించి ముందుకు సాగారు. నర్మదా పరాక్రమ చేసేటప్పుడు ఇలా దారిలో ఎందరినో సాధువులను కలిసారు. వారికి బ్రహ్మజ్ఞానం గురించి, ఆత్మను తెలుసుకొనుట గురించి తెలిపారు. ముందుకు సాగి త్రిశూలపాణి అడవిలోకి ప్రవేశించారు. ఈ అడవి గుండా ప్రయాణం చేయునప్పుడు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ముందుకు పోవటానికి అసాధ్యం అనిపించసాగింది. వారు నిరంతరం తన గురువైన స్వామి సమర్థ నామజపం చేసుకుంటూ, అడ్డంకులు తొలగి యాత్ర పూర్తి అగుటకు ప్రార్థించు చుండిరి. అప్పుడు నర్మదా మాత ప్రాతఃకాలం లో పాలు అమ్మే ఆమె లాగా వచ్చి వారికి పాలను ప్రసాదించింది. అవి సేవించగానే వారి ఒళ్ళు నొప్పులు అన్నీ మాయమై నూతన ఉత్సాహం వచ్చింది. ఆమెకి కృతజ్ఞతగా ప్రణమిల్లి ముందుకు సాగారు. దారిలో ఒక దొంగ సాధువు కత్తి ఎత్తి వారి మీదికి దాడి చేయటానికి ప్రయత్నించగా వారు ఒక్క చూపుతో కత్తిని పనికిరాని దానిగా చేశారు. కత్తికి వున్న పదును మొత్తం పోగా ఆ సాధువు భయపడి నమస్కారం చేయగా యాత్రలో ముందుకు సాగారు.

తరువాత వారు ఒక పెద్ద రహదారి మీదకు వచ్చిరి. సాధువుగా కనిపిస్తు ఆధ్యాత్మికత నమ్మని, భస్మాలు తయారుచేయు ఒక సాధువుకు అసలైన ఆధ్యాత్మికత వివరించి,సాధనా మార్గంలోకి మళ్లించి ముందుకు సాగారు. నర్మదా పరాక్రమ చేసేటప్పుడు ఇలా దారిలో ఎందరినో సాధువులను కలిసారు. వారికి బ్రహ్మజ్ఞానం గురించి, ఆత్మను తెలుసుకొనుట గురించి తెలిపారు. ముందుకు సాగి త్రిశూలపాణి అడవిలోకి ప్రవేశించారు. ఈ అడవి గుండా ప్రయాణం చేయునప్పుడు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ముందుకు పోవటానికి అసాధ్యం అనిపించసాగింది. వారు నిరంతరం తన గురువైన స్వామి సమర్థ నామజపం చేసుకుంటూ, అడ్డంకులు తొలగి యాత్ర పూర్తి అగుటకు ప్రార్థించు చుండిరి. అప్పుడు నర్మదా మాత ప్రాతఃకాలం లో పాలు అమ్మే ఆమె లాగా వచ్చి వారికి పాలను ప్రసాదించింది. అవి సేవించగానే వారి ఒళ్ళు నొప్పులు అన్నీ మాయమై నూతన ఉత్సాహం వచ్చింది. ఆమెకి కృతజ్ఞతగా ప్రణమిల్లి ముందుకు సాగారు. దారిలో ఒక దొంగ సాధువు కత్తి ఎత్తి వారి మీదికి దాడి చేయటానికి ప్రయత్నించగా వారు ఒక్క చూపుతో కత్తిని పనికిరాని దానిగా చేశారు. కత్తికి వున్న పదును మొత్తం పోగా ఆ సాధువు భయపడి నమస్కారం చేయగా యాత్రలో ముందుకు సాగారు.

దారిలో ఒక గొప్ప యోగి అయిన శ్రీ విఠ్ఠల చైతన్య మహరాజ్ గారిని కలుసుకున్నారు. తరువాత యాత్రలో వీరు బీడ్కర్ మహరాజ్ గారికి మార్గదర్శకులుగా వున్నారు. వారు బీడ్కర్ మహరాజ్ గారికి చలి మరియు వేడి వలన కలిగే దుష్ప్రభావాలను తట్టుకొను యోగ విద్యను నేర్పారు. ఇంకా ఈ యాత్రలో పరిక్రమకు వచ్చే యాత్రికులకు సహాయం చేయు ధనికులను కూడా దారిలో కలుసుకున్నారు. వారు ప్రార్థించిన మీదట, వారి నిస్వార్థ బుద్ధిని చూసి వారు నుంచి చెక్క పాదుకలు, మంచి నీరు త్రాగు పాత్ర, కమండలము స్వీకరించారు. బీడ్కర్ మహరాజ్ గారి యొక్క కీర్తిని,యోగ శక్తిని ప్రచారం చేయడం మొదలుపెట్టారు. వారికి ఇది ఒక పరీక్షా కాలం. మంచి గంధము సువాసన ఆ ప్రదేశం అంతా వ్యాపించినట్టు వారి కీర్తి వ్యాపించసాగింది. వారు దీనిని ఇష్టపడక రాత్రి కి రాత్రి బరూచ్ దగ్గర కల నర్మద ఆవలి ఒడ్డుకు చేరారు. అక్కడ ఉదయాన్నే ఒక గుజరాతీ బ్రాహ్మణుడు మొలల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోవడానికి నర్మదా నది ఒడ్డుకు వచ్చాడు. అప్పుడు మహరాజ్ అతనిని ఆపి,"ఆత్మహత్య మహాపాపము. నీవు ఓర్పుగా నీ కర్మఫలాలను అనుభవించు. భగవంతుని శరణు వేడితో ఆయన దయచూపి నీ బాధను తగ్గించగలడు ",అన్నారు. ఆ బ్రాహ్మణుడు బాధ భరించలేక మహరాజ్ చరణములు పట్టుకుని వదలక కూర్చున్నాడు. అప్పుడు వారు అతని బాధ తగ్గించుటకు తన యోగశక్తిని వినియోగించడం ఇష్టపడక ఆ బాధను తనమీదకు తీసుకుని, ఆ బ్రాహ్మణుడి బాధను తగ్గించారు.ఆ తరువాత వారు జీవిత పర్యంతం ఆ బాధను అనుభవించారు. జనులకు దూరంగా వుండాలని వారు మళ్ళీ త్రిశూలపాణి అడవిలోకి వెళ్లారు.

అడవిలో వారిని ఒక కొండచిలువ బారి నుంచి భిల్లులు రక్షించారు. వారిని ఒక తోడేలు తరుముకు రాగా పరిగెడుతూ ఒక గ్రామంలోని నర్మదా నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ నర్మదా మాత అందమైన యువతి వేషధారణలో వచ్చి వారిని పరీక్షించింది. వారు సద్గురు శ్రీ స్వామి సమర్థ దయ వలన ఎటువంటి విషయవాసనలకు లోనుగాక పరీక్షలో కృతార్థులైరి.ఈ విధంగా త్రిశూలపాణి అడవిలో ముందుకు ప్రయాణం చేసి నర్మద ఒడ్డున కల,అందమైన ' శతధార ' అను ప్రదేశమునకు చేరుకున్నారు. అక్కడ చాలా బాణలింగములు దొరుకుతాయి. బీడ్కర్ మహరాజ్ గారు లోతైన నర్మదలో మునిగి ఒక భక్తునికి ' చంద్రశేఖర ' అను బాణలింగమును తీసిచ్చారు. తరువాత ప్రయాణం చేస్తూ ధర్మశాల అనే ప్రదేశం చేరుకొని కొంత విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ తీవ్రమైన తపస్సు చేసి, సమాధి స్థితి కూడా పొందిన ఒక యోగిని, మహరాజ్ ఆశీస్సుల కోసం రాగా ఆమెను ఆశీర్వదించి అనుగ్రహించారు. వారికి నర్మదా నది ఒడ్డున గల 'మహేశ్వరం 'అను గ్రామంలో వుండగా శ్రీ స్వామి సమర్థ మహాసమాధి చెందారనే వార్త అందింది. ఈ వార్త తెలిసి దుఃఖపడి చిన్నపిల్లవానిలా శోకించారు. వెనుకకు వెళ్లి పోదామని కూడా అనుకున్నారు. కాని స్వామి ఆ రాత్రి కలలో కనిపించి, "

నేను జనన మరణాలకు అతీతుడను. నేను ఎల్లప్పడూ వుంటాను. భక్తులను రక్షిస్తుంటాను. దుఃఖించక యాత్ర పూర్తి చేయి.నా ఆశీస్సులతో పాటు, నర్మదా మాత ఆశీస్సులు కూడా వుంటాయి",అన్నారు. ఈ స్వప్న సందేశాన్ని స్వామి ఆజ్ఞగా భావించి యాత్రలో ముందుకు ప్రయాణం చేశారు.

ఓంకారేశ్వర్(ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రములలో ఒకటి)దాకా పరిక్రమ ప్రారంభ స్థలముదాకా చేయాలి అనే స్వామి ఆజ్ఞ వలన వారు ప్రయాణం చేస్తూ పాంథా అను ప్రదేశమునకు చేరుకున్నారు. అక్కడ ఒక మఠములో పీఠాధిపతులు ఎవరు లేక ఖాళీగా వుంది. ఆ మఠంలో పీఠము మీద ఆసీనులై, ధ్యానం చేయుచూ బ్రహ్మానందానుభూతిని పొందిరి. అక్కడ కొద్ది రోజులు నివాసమున్నారు. నెమ్మదిగా వారి ఆశీర్వాదము కొరకు ప్రజలు రావటం మొదలు అవ్వటం ప్రారంభం అయింది. అందవలన వారు ఒక రాత్రి ఆ మఠము విడిచి తన గమ్యస్థానమైన ఓంకారేశ్వర్ వైపుకు పయనమయ్యారు. వారి దగ్గర డబ్బులు లేనందున నర్మద దాటించటానికి పడవవాడు ఒప్పకొనలేదు. అప్పడు వారు నర్మద మీద నడిచి వెళ్లటానికి సిద్ధపడ్డారు. అప్పడు పడవలోని వారు స్వామి గొప్పతనం గుర్తించి స్వామిని పడవలోకి ఎక్కించుకున్నారు. ఓంకారేశ్వర్ చేరంగానే ఆలయంలోకి ప్రవేశించి ధ్యాననిమగ్నులైనారు. అప్పడు వారికి ఎదురుగా ఐదు పడగలు కల నాగుపాము ప్రత్యక్షమై ఆశీర్వదించింది. ఓంకారేశ్వర్ లోని సాధువులందరూ మహరాజ్ గారిని భిక్ష కోరారు. అప్పడు నర్మదా మాత ప్రత్యక్షమై ఒక బంగారు గాజును ప్రసాదించింది. ఆ పైకముతో సాధువులందరికీ తృప్తిగా భోజనం పెట్టారు. దానితో వారి నర్మదా పరిక్రమ పరిసమాప్తి అయింది.

## సమాప్తము




## నర్మదా ఉత్తర వాహిని పరిక్రమ

## హర నర్మదే

ఒక పర్వతం మీద ఒక యోగి తపస్సు చేయడం ఒక చిన్న పాప చూసి,మనుష్యులు గా జన్మించిన తరువాత ఇలా తీవ్ర తపస్సు చేయాలి కాబోలు అని తాను కూడా తీవ్ర తపస్సులో కూర్చుంది. ఆ పాప తపస్సును చూసి మహాదేవుడు సంతృప్తి చెంది ఆ పాప కి ప్రత్యక్షం అయి" పుత్రి!నీ పేరు నర్మద. నది వై,నీ నది తీరంలో ఉన్న వారికి సుఖము నివ్వు.ఈ ప్రపంచం మొత్తం నాశనం అయిన నువ్వు మాత్రం నాశనము అవ్వవు.ఎప్పడూ బాలిక గా,కన్య గా అందరికి దర్శనం ఇవ్వు.నీ తీరం వెంబడి ప్రతి రాయి ఒక శివలింగం నే.నేను,పార్వతి సహా అనేక దేవతలు,మహా యోగులు. ని తీరం లోనే కొలువు ఉంటాము.నీకు చేసే పరిక్రమ యే ఒక ఆధ్యాత్మిక సాధన అవుతుంది. అని ఆశీర్వదించారు.

**ఈ నర్మదా పరిక్రమ 3 రకాలు.**

1.పూర్తి పరిక్రమ

2.ఉత్తర వాహిని పరిక్రమ

3.విశ్రాంతి పరిక్రమ(బ్రేక్)

1.**పూర్తి పరిక్రమ** కు సుమారు 5 నెలలు నుంచి 6 వరకు పడుతుంది. ఈ పరిక్రమ లో బీడ్కర్ మహరాజ్,రంగవధూత అనుభవాలు గురించిఇంతకు ముందు తెలిసుకున్నాము.

2.**ఉత్తర వాహిని పరిక్రమ** ఇది సుమారు 3 రోజులు పడుతుంది. మాములు గా చైత్ర మాసం లో ఉంటుంది. ఈ పరిక్రమ కూడా పవిత్రమైన ది.

3.**విశ్రాంతి పరిక్రమ** నడవలేని వారికి,ఉద్యోగుల కు 15 రోజులు నడిచి,ఆ ప్రాంతం గుర్తు పెట్టుకొని,వెళ్ళిపోయి,మళ్ళీ ఆ ప్రాంతం నుంచి నడవవచ్చు.

## నర్మదా ఉత్తర వాహిని పరిక్రమ

రైవా నది గా పిలవబడే నార్మదా నది రాజ్ పిపాలా ,నర్మదా జిల్లా లోని రాంపూర్ అనే ఊరు గరుడేశ్వర్ కు దగ్గర నుంచి ఉత్తర వాహిని అవుతుంది.ఈ పరిక్రమ కు దారిలో అనేక ఆశ్రమాలు కూడా ఉన్నాయి.ఆ ఆశ్రమాలు వారు పరిక్రమ వాసులకు సేవ చేస్తుంటారు.నది కి అవతల వడ్డున నర్మదే హర్ నామం,తపోవన్ ఆశ్రమం కూడా వస్తుంది. పరిక్రమ కు టార్చి లైట్,ఒక కర్ర,2 జతల బట్టలు ఉండాలి. దారిలో మణి నాగేశ్వర్ మందిరం వస్తుంది. కపిల మహాముని తపస్సు చేసిన ప్రాంతం.ఇక్కడ సాధన చేస్తే సర్వ సిద్ధులు ఫలిస్తాయి అని అంటారు.

## దత్త క్షేత్రాలు(గుజరాత్)

## గరుడేశ్వర్

శ్రీ వాసుదేవనంద సరస్వతి దేశం అంతా పర్యటించి చివరకు స్వామి నర్మదా నది వడ్డున సమాధి చెందిన ప్రాంతం.స్వామి దత్తాత్రేయ స్వామి పై,దత్త మహత్యం,ద్వి సహస్త్రీ, దత్త పురాణం,దత్తాత్రేయ స్తోత్రలు రచించి,వారి జీవితాంతం పూజించిన 2 దత్త విగ్రహాలు ఇక్కడే ఉన్నాయి.నర్మదా నది ఇక్కడ అతి పవిత్రమై ఉత్తర వాహిని అయి ప్రవహిస్తోంది. ఇక్కడ నుంచి నర్మదా ఉత్తర వాహిని పరిక్రమ మొదలు పెట్టి,15 రోజుల లో తిరుగి గరుడేశ్వర్ అవతల వడ్డు కు వచ్చి పడవ పై ఇవతల వడ్డు కు వస్తారు.పూర్తి పరిక్రమ చేయలేని వారికి ఇది మంచిది. స్వామి చివరి రోజు దత్త స్వామి కి అభిముఖంగా కూర్చొని శ్వాస నిరోధించి,దీర్ఘ ఓం కారం స్మరించి 1914 లో ఆషాఢ శుద్ధ పాడ్యమి రోజు,ఆరుద్ర నక్షత్రం లో రాత్రి 11 గంటల సమయం లో సమాధి చెందారు.వారి శరీరం ను దత్త సంప్రదాయం ప్రకారం జల సమాధి చేశారు.వారు కూర్చున్న ప్రాంతంలో స్వామి వారికి కుటీర o వున్న ప్రాంతం ను సమాధి మందిరం గా పిలుస్తారు. దత్త స్వామి పిలిస్తే పలుకుతారు ఇక్కడ. **అడ్రస్: శ్రీ వాసుదేవనంద దేవస్థానం, గరుడేశ్వర్, రాజ్-పిల్ల, బరుచీ జిల్లా, గుజరాత్-393145.**

నర్మదా పరిక్రమ కు వెళ్లేవారు అమ్మ ఎప్పడూ కుడి చేతి వైపు ఉండేలా చూసుకోవాలి.

2 వ క్షేత్రం శివమందిరం అయిన కపిలేశ్వర్ వస్తుంది.కపిల మహర్షి తపస్సు చేసిన ప్రాంతం గా పిలుస్తారు. ఈ నది ని మహేశ్వరి గంగ, దక్షిణ గంగ,గా కూడా పిలుస్తారు. రాం పురు నుంచి మొదలుపెట్టి,రాం చోడ్ రాయ్ మందిరం నుంచి వేకుమాఝామున నర్మదా నది లో స్నానం చేసి, బయలు దేరి మంగ్రోల్ వైపు పయనించాలి.గ్రామస్థులు వంతుల వారిగా వేడిగా టీ,ఉపహారం అందిస్తారు.వారి సేవ అనన్యం. మంగ్రోల్ చేరి అక్కడ నుంచి సియారం ఆశ్రమం వైపు నడవాలి.తరువాత నర్మదా నదిలో అవతల కల తిలక్ వాడా వైపు పడవ లో ప్రయాణం చేసి,అవతల వడ్డున చేరి తిరిగి రాం పురా వైపు నడక సాగించాలి.

**తిలక్ వాడా**. ఈ క్షేత్రం అతి ప్రాచీన క్షేత్రం. గౌతమ మహర్షి తపస్సు చేసిన ప్రాంతం.అహల్య కు శాపం ఇచ్చిన తరువాత పశ్చాత్తాపం చెంది,ఇక్కడ కు వచ్చి తపస్సు చేశారు.వాసుదేవనంద సరస్వతి స్వామి నర్మదా ప్రదక్షిణ చేసి దత్త ఆజ్ఞ పై ఇక్కడ 8 వ చతుర్మాస్యం చేశారు.వాసుదేవనంద సరస్వతి స్వామి నే స్వయంగా ఇక్కడ ఔదుంబర్ వృక్షము క్రింద దత్తాత్రేయ విగ్రహం ప్రతిష్ఠ్ చేశారు. ఇక్కడే సమర్ధ రామదాసు స్వామి కూడా తపస్సు చేసి,హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠ చేశారు.ఇక్కడ 60 సంవత్సరాలు జీవించి సజీవ సమాధి ఉంది.ఇక్కడ వాసుదేవనంద సరస్వతి స్వామి వాడిన వస్తువులు, విసిని కర్ర,ఉన్నాయి.ఇక్కడ నుంచి స్వామి కుటిరం కి వెళితే అక్కడ రాగి రేకు మీద స్వామి స్తోత్రలు, చేతితో రాసిన కొన్ని ఉన్నాయి. రూట్ మాప్:వడోదర నుంచి 60 km దూరం లో ఉంది.

**అడ్రస్:శ్రీ క్షేత్ర తిలక్ వాడా, వాసుదేవనంద కుటీర, నర్మదా జిల్లా, గుజరాత్. Ph no-9427157278.**

# శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారి తో  నర్మదా మాత అనుబంధం

శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారకి నర్మదా మాత తో అనుబంధం చాలా సుదీర్ఘమైనది మరియు అవ్యాజమైన ప్రేమ నిండి వుంది. శ్రీ స్వామి వారు తమ చాతుర్మాస్యాలలో ఎక్కువ నర్మదా ఒడ్డున చేశారు. నర్మదా మాత స్వామి వారిని తమ బిడ్డలాగా చూసుకున్నారు. ఒకసారి వెన్ను నొప్పి తో బాధపడుతున్న స్వామి వారికి నర్మదా మాత నొప్పి నివారణ మంత్రం చెప్పి తరువాత బిక్షకు వెళ్లమన్నది. ఒకసారి బిక్ష దొరకకపోతే ఏ గ్రామంలోకి వెళితే బిక్ష దొరకుతుందో చెప్పింది. ఇవి కొన్ని మాత్రమే. ఒకసారి గరుడేశ్వర్ లో స్వామి వారు వుండగా అన్నం వండే పెద్ద వంటపాత్ర, నీళ్ళలో కడుగుతుండగా నదిలో పడి కొట్టుకు పోయింది. విచారపడిన మహిళలు వెంటనే స్వామి వారి దగ్గరకు వచ్చి వారి బాధని చెప్పకున్నారు. వారు వెంటనే నది దగ్గరకు వెళ్ళి, నీటిని తమ దండంతో తాకి, " ఈ వంట పాత్రను నర్మదా మాత ఎందుకు కావాలనుకుంటున్నది? తన పిల్లల పోషణ విషయంలో ఎందుకు అడ్డంకిగా మారుతున్నది?" అన్నారు. ఈ మాటలు అనడంతోనే, క్రిందికి నదిలో కొట్టుకుపోతున్న ఆ పెద్ద వంటపాత్ర, ఒడ్డు వైపుకు కొట్టుకు వచ్చింది. దానిని మహిళలు ఆనందంతో తెచ్చుకున్నారు. అక్కడ అన్నదానానికి ఆ పాత్ర ఒక్కటే ఆధారం.  ఆత్మ సాక్షాత్త్కారం పొందిన వ్యక్తులు ప్రకృతితో మమేకమై, సామరస్యాన్ని,శాంతి ని అనుభవిస్తూ సంపాదిస్తుంటారు.

**సమాప్తము**

# నర్మదాష్టకం

సబిందుసింధుసుస్ఖలత్తరంగభంగరంజితం
ద్విషత్సు పాపజాతజాతకాదివారిసంయుతమ్ |
కృతాంతదూతకాలభూతభీతిహారివర్మదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ౧ ||

త్వదంబులీనదీనమీనదివ్యసంప్రదాయకం
కలౌ మలౌఘభారహారిసర్వతీర్థనాయకమ్ |
సుమచ్ఛకచ్ఛనక్రచక్రవాకచక్రశర్మదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ౨ ||

మహాగభీరనీరపూరపాపధూతభూతలం
ధ్వనత్సమస్తపాతకారిదారితాపదాచలమ్ |
జగల్లయే మహాభయే మృకండుసూనుహర్మ్యదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || 3 ||

గతం తదైవ మే భయం త్వదంబు వీక్షితం యదా
మృకండుసూనుశౌనకాసురారిసేవితం సదా |
పునర్భవాబ్ధిజన్మజం భవాబ్ధిదుఃఖవర్మదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ४ ||

అలక్ష్యలక్షకిన్నరామరాసురాదిపూజితం
సులక్షనీరతీరధీరపక్షిలక్షకూజితమ్ |
వసిష్ఠశిష్టపిప్పలాదికర్దమాదిశర్మదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ५ ||

సనత్కుమారనాచికేతకశ్యపాత్రిషట్పదైః
ధృతం స్వకీయమానసేషు నారదాదిషట్పదైః |
రవీందురంతిదేవదేవరాజకర్మశర్మదే
త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ६ ||

అలక్షలక్షలక్షపాపలక్షసారసాయుధం

తతస్తు జీవజంతుతంతుభుక్తిముక్తిదాయకమ్ |

విరించివిష్ణుశంకరస్వకీయధామవర్మదే

త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ౬ ||

అహో ధృతం స్వనం శ్రుతం మహేశికేశజాతటే

కిరాతసూతబాడబేషు పండితే శఠే నటే |

దురంతపాపతాపహారి సర్వజంతుశర్మదే

త్వదీయపాదపంకజం నమామి దేవి నర్మదే || ౭ ||

ఇదం తు నర్మదాష్టకం త్రికాలమేవ యే సదా

పఠంతి తే నిరంతరం న యాంతి దుర్గతిం కదా |

సులభ్యదేహదుర్లభం మహేశధామగౌరవం

పునర్భవా నరా న వై విలోకయంతి రౌరవమ్ || ౮ ||

# నర్మదా హారతి

1. జయ జయ నర్మద ఈశ్వరి మేకలంజాతే

   నీరాజయామి నాశిత తాపత్రజాతే॥జయ జయ ॥

2. వారితసంస్మృతిభీతే సురవరముని గీతే

   సుఖదే పావనకీర్తే శంకరతనుజాతే

   దేవాపగాధితీర్థే దత్తాగ్న్యపుమర్థే

   వాచామగమ్య కీర్తే జలమయసన్మూర్తే ॥జయ జయ ॥

3. నందనవనసమతీరే స్వాదుసుధానీరే

   దర్శితభవపరతీరే దమితాంతకసారే

   సకలక్షేమాధారే వృతపారావారే

   రక్షాస్మానతిఘోరే మాగ్నాన్సంసారే ॥జయ జయ ॥

4. స్వయశః పావితజీవే మాముద్ధర రేవే

   తీవం తే ఖలు సేవే త్వయి నిశ్చిత భావే

   కృతదుష్కృత దవదావే త్వత్పదరా జీవే

   తారక ఇహ మేతిజవే భక్త్యాతే సేవే ॥జయ జయ

పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి విరచిత నర్మదా హారతి

సమాప్తము